సచిత్ర - సాహిత్య ('e')పత్రిక

# కిటికి

గౌరవ సలహాదారులు :
ఎస్. వీరయ్య
డా॥ నలిమెల భాస్కర్
డా॥ యాకూబ్
డా॥ రఘు
కె. ఆనందాచారి

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
www.navatelanganabooks.com
Available @ amazon & Flipkart

సంపాదక వర్గం :
జి. విజయరావు (ప్రధాన సంపాదకులు, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్)
కె. చంద్రమోహన్ (ఎడిటర్, కిటికి)
తంగిరాల చక్రవర్తి (వర్కింగ్ ఎడిటర్, కిటికి)
కె. సంగీత (వెబ్ ఎడిషన్ ఇన్‌ఛార్జి, కిటికి)

మార్చి- ఏప్రిల్-2021
బులిటెన్-నెం. 4

సంపాదకీయం

## పుస్తక ప్రదర్శనల ఆవశ్యకత

కొత్త తెలుగు సంవత్సరం, కొత్త ఆర్థిక సంవత్సరం, సరికొత్త ఆలోచనల్ని మోసుకొచ్చింది, ఈ ఏప్రియల్ మాసం. అలాగే అంతర్జాతీయ పుస్తక దినోత్సవాన్ని అందించింది. (23 ఏప్రియల్) ఆ రోజు షేక్స్‌పియర్ మహాకవి జయంతి, వర్ధంతి కూడా! పుస్తకాన్ని రచయితను గౌరవించే రోజు ఇది. కరోనా పరిస్థితుల్లో ఆన్‌లైన్ క్లాసులు, ఆన్‌లైన్ జూమ్ మీటింగ్‌లు, పుస్తకావిష్కరణలు, కవిసమ్మేళనాలు జరుగుతున్నాయి. కరోనా రెండోవ దశ పంజా విసురుతోంది. అన్ని పరిశ్రమల లాగే ప్రచురణ రంగం, పత్రికారంగం, పుస్తక ప్రపంచం కరోనాతో కుదేలైంది. చాలా ప్రముఖ పత్రికలు, సాహిత్య మాస పత్రికలు మూత పడటం విషాదకరం!! రేపటి తరం పిల్లలకు, దేశభక్తి-స్వేచ్ఛ-స్వాతంత్ర్యం - స్వాలంబన, సార్వభౌమత్వంపై అవగాహన, సేవాభావం, సృజనాత్మక ఆలోచనలు పెంపొందింపజేయాలి. అందుకు బాలసాహిత్యం, చరిత్ర, వీరుల త్యాగచరితలు అధ్యయనం చేయించాలి. వారికి వీరగాధలు చెప్పాలి. కరోనా రెండవ (అకడమిక్ ఇయర్) విద్యా సంవత్సరాల్ని మింగేస్తోంది. మళ్ళీ కరోనా కాలుదువ్వుతోంది. ఇంట్లో వుండే చదువులు, ఆటలు, సినిమాలు, వినోదాలు కొనసాగించే స్థితి పిల్లలపై రానున్న రోజుల్లో తీవ్ర మానసిక ఒత్తిడి ప్రభావం చూపనుంది. మరోవైపు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రైతాంగం, రాజధానిలో ఉద్యమిస్తోంది. అన్ని పరిశ్రమల్లాగే పత్రికా, పుస్తక ప్రచురణరంగం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. పిల్లల్లో మూఢవిశ్వాసాలు పాదుకొల్పే చర్యలు -జ్యోతిష-మంత్ర-తంత్రాలు.. ప్రశ్నించడం నేర్పని పురాణ పౌరాణిక గాథలు పాఠ్యాంశాలుగా పసిమొదళ్ళలో పాలకులు విద్యలో భాగం చేస్తూ బోధిస్తున్నారు. ఆటపాటలు లేక బళ్ళు తెరవక నలుగుర్ని కలవలేక పొందాల్సిన విజ్ఞానాన్ని రేపటితరానికి అందించలేని పరిస్థితులు, దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్ళే పాలకుల తీరును గమనించాలి. ఆన్‌లైన్ విద్యకే పరిమితమైన విద్యార్థి లోకానికి గొప్ప ఊరట కలిగించే రీతిలో బాలల వికాసం కోసం ఈ మధ్య దాదాపు 80 మంది ప్రముఖ ప్రచురణకర్తల పుస్తకాలతో నవతెలంగాణ బుక్‌హౌస్ చిక్కడపల్లి కేంద్రంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు అపూర్వ స్పందన వచ్చింది. పిల్లలు తమ తల్లిదండ్రులతో, మిత్రులతో యీ పుస్తక ప్రదర్శనకు తరలి రావడం ఆనందకర విషయం. ఏడాదికి 35 లక్షల పుస్తకాలు ముద్రణవుతున్నాయి. బాలసాహిత్యం. కథలు, చిత్రలేఖనం, అట్లాస్, నిఘంటువులు, నేతల జీవిత చరిత్రలు పిల్లల ఇష్టంగా కొంటున్నారు. ఏకలవ్య, అమరచిత్ర, డ్రీమ్‌లాండ్, ఎన్‌బిటి, హెచ్‌బిటి, స్కొలాస్టిక్, రూప, జె.పి. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, లెఫ్ట్‌వర్డ్, ప్రగతి, మలుపు అడుగుజాడలు, లాంటి పబ్లిషర్స్ పుస్తకాలు పిల్లల్ని బాగా ఆకర్షించాయి. విద్యతో బాటు వినోదం, విజ్ఞానం, వికాసం అందించే మంచి పుస్తకాల్ని .... విస్తృతంగా పంపిణి చేయాలనే సందేశం ఈ పుస్తక ప్రదర్శన ఇస్తున్నాయి.

-ఎడిటర్ ..

## మార్చి 21 - ప్రపంచ కవిత్వ దినోత్సవం

పురాతన భాషల మనుగడ, ప్రపంచ అభివృద్ధిలో, ప్రపంచ జ్ఞానోదయంలో, యుద్ధ వీరులను ప్రోత్సహింపులో కవిత్వ పాత్ర, ప్రాధాన్యతలను గుర్తు చేసుకోవడం కోసం.. ప్రపంచ కవితా దినోత్సవాన్ని దేశ దేశాల్లోని కవులు పండుగగా జరుపుకొంటారు. రోమన్ కవి ఒజల్ జ్ఞాపకార్థంగా యీ కవితా దినోత్సవం జరుపుకొనే వారు పాశ్చాత్యులు.. 1999 దాకా అక్టోబర్ 15న ఈ ప్రపంచ కవితా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. 1999లో పారిస్‌లో జరిగిన యునెస్కో 30వ సాధారణ సమావేశంలో మార్చి 21వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ప్రపంచ కవితా దినోత్సవంగా జరుప నిర్ణయించారు.

## 23, ఏప్రిల్ ప్రపంచ పుస్తక దినోత్సవం

23 ఏప్రిల్ 1564 ఇంగ్లాండులో షేక్స్ ఫియర్ పుట్టారు. తన 52వ ఏట 23 ఏప్రిల్ 1616 మరణించారు. 17వ శతాబ్దంనాటి యూరప్‌లో ఈ రోజును సెయింట్ జార్జ్ డే గా పాటించేవారు. స్పెయిన్ లో ఇదే రోజున ప్రతి పుస్తక కొనుగోలు పై ఒక గులాబీని బహుమతిగా ఇస్తారు. సెవాంతెస్, షేక్స్పియర్, ఇన్కా గర్సిలాసో, వేగా అనే ప్రఖ్యాత రచయితలు 1616 సంవత్సరంలో ఇదే రోజు మరణించారు. అంతేకాదు జోసెఫ్ ప్లా, వ్లాదిమర్, మారిస్ ద్రువాం ఇలా ఇంకా చాలా మంది ప్రపంచ ప్రఖ్యాత రచయితలు ఇదే రోజు మరణించడమో, జన్మించడమో జరిగింది. కావున ఈ రోజును ప్రపంచ పుస్తక దినోత్సవం జరుపుకోవాలని 1955లో యునెస్కో ప్రకటించింది.



ఈ పుస్తకాలన్నీ కేవలం & 400/- -లకే లభించును.

అభినందన



## ప్రముఖ కవి నిఖిలేశ్వర్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

### కన్నెగంటి అనసూయకు బాలసాహితి, మానస ఎండ్లూరికి యువ పురస్కారం





2020 సంవత్సర కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ "విప్లవ కవి" నిఖిలేశ్వర్ గారికి లభించింది. "అగ్నిశ్వాస" (2015-17) కవితా సంకలనం ఈ పురస్కారానికి ఎంపికైంది. నిఖిలేశ్వర్‌గా ప్రసిద్ధులైన కుంభం యాదవరెడ్డి యాదాద్రి భువన గిరి జిల్లా వీరల్లి వాసి. ఆరుగురు దిగంబర కవుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. విరసం వ్యవస్థాపక కార్యదర్శిగా పనిచేశారు. అర్థ శతాబ్ధిగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భూస్వామ్య, పెత్తందారీ పాలక వర్గాలకు వ్యతిరేకంగా వీరు రచనలు.. ప్రసంగాలు చేసారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో 1975లో వీర్ని అరెస్ట్ చేసారు. ఈ వ్యవస్థలో ఉండే అసమానతలు, దోపిడి, కుల, వివక్ష ఇలాంటి రుగ్మతలకు "మార్క్సిజమే" పరిష్కారం అని నమ్మిన నిఖిలేశ్వర్ 1938లో జన్మించారు. 1964-66 మధ్య గొల్కొండ పత్రికలో ఉప సంపాదకులుగా పనిచేశారు. 1971లో పిడి యాక్ట్ (మీసా) కింద జైల్లో నిర్బందించింది ప్రభుత్వం. 1992 నుండి 1997 దాకా కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యునిగా కొనసాగారు.

మండుతున్న తరం (1972) ఈనాటికీ(1984) నాలుగు శతాబ్దాల సాక్షిగా నా మహానగరం (1991) ఎవరీ ప్రజాశత్రువులు (1997) జ్ఞాపకాల కొండ (2004) వీరి ప్రసిద్ధ గ్రంథాలు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం క్రింద లక్ష రూ॥ నగదు, తామ్ర ఫలకం, శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరిస్తారు.

''మిళింద'' కథనంతో కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కారం పొందిన ఎండ్లూరి మానస.. "విహంగ" అంతర్జాల సాహిత్య పత్రికకు సంపాదకురాలుగా ఉన్నారు.

"స్నేహితులు" బాలల కథలు రాసిన కన్నెగంటి అనసూయ"కు బాలసాహిత్య పురస్కారం లభించింది. వీరు ఆకాశవాణిలో ప్రసంగాలు చేసారు. 2009లో 'మానస' అనే సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీతలకు కిటికి అభినందనలు తెలుపుతుంది.

## "ఆనరరీ ఫెలో ఆఫ్ సాహిత్య అకాడమీ" కి ఎంపికైన మనకాలం సాహితీ మేధావి "వేల్చేరు నారాయణరావు"

మనదేశ సాహిత్య రంగంలో అరుదైన గౌరవానికి ఎంపికైన 14వ వ్యక్తిగా, తొలి భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు. గతంలో వి.ఎస్.నైపాల్, ప్రొఫెసర్ డేనియల్ హెచ్.హెచ్. ఇంగాల్స్ తదితరులు ఈ అత్యున్నత సాహితీ గౌరవాన్ని దక్కించుకొన్నారు. కవిగా, రచయితగా, అనువాదకునిగా, భాషా సాహిత్య వేత్తగా, ప్రొఫెసర్‌గా, రీసెర్చ్‌లో ఫెలోగా, వేల్చేరు నారాయణరావు బహుముఖ ప్రజ్ఞాశీలి. ఈ దేశ సాహిత్య అకాడమీ అనరరీ ఫెలోషిప్(2021-మార్చి)కు వేల్చేరు ఎంపిక కావడం గొప్ప విషయం. "అనరరీ ఫెలో ఆఫ్ సాహిత్య అకాడమీ" అవార్డ్ గ్రహీతను తెలుగు వారంతా అభినందిస్తున్నారు. "వేల్చేరు ప్రసిద్ధ తెలుగు కావ్యాలను, అన్నమయ్య, క్షేత్రయ్య సాహిత్యాలను ఆంగ్లంలోకి అనువదించారు. గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకాన్ని "గాళ్స్ ఫర్ సేల్" పేరిట



ఆంగ్లంలో తర్జుమా చేసారు. "ద పొయెట్ హూ మేడ్ అండ్ కింగ్స్" పేరుతో శ్రీనాథుడి సాహిత్యం గురించి ప్రపంచానికి చెప్పారు. ప్రబంధాలు, కావ్యాలు, శతకాలు, పదసాహిత్యాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసారు. అధ్యాపక వృత్తిలో సేవలందించి విదేశాలకు వెళ్ళి ఉన్నత చదువులు చదివి హిబ్రూ యూనివర్సిటి ఆఫ్ జెరూసలెంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ యూనివర్సిటి ఆఫ్ మ్యాడి సన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్‌లో ఫెలోగా పనిచేసిన మేధావి వేల్చేరు. 1971 నుండి తెలుగు సాహిత్యాన్ని విదేశీయులకు పరిచయం చేస్తూ మాతృభాషా కీర్తిని ఖండాంతరాలకు వ్యాపింప చేసారు. అమెరికాలో తెలుగు ఆచార్యుడిగా గుర్తింపు గౌరవాలు పొందారు. కొప్పాకలో ఉంటున్నారు.


30% డిస్కౌంట్ కావాలా?

నవతెలంగాణ పుస్తక మిత్రలో చేరండి!

సంవత్సరానికి ఐదు వేలకి పైగా లాభం పొందండి!

వివరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి!

ఫోన్ : 9490099373/378

Fb Page : navatelanganapublishinghouse

website : www.navatelanganabooks.com




## మాట (దీర్ఘ కవిత)



కవి: **చిన్ని నారాయణరావు**
**పేజీలు:** 132 వెల: 150/-
**ప్రతులకు :** చిన్ని నారాయణరావు
ఇ.నెం. 27-1-171, ఆదిత్య నగర్, చిల్డ్రన్స్ పార్క్ రోడ్.
నెల్లూరు-524002, ఫోన్: 9440202942

కవి ఈ దీర్ఘకవితను తన మాతృమూర్తి కీ.శే చిన్ని రామలక్ష్మమ్మగారికి అంకితం చేసారు. THE# WORD అంటూ ఈ కవిత్వాన్ని ఆంగ్లానువాదం కూడా భారత ఉపరాష్ట్రపతి మాన్యశ్రీ వెంకయ్య నాయుడు అవిష్కరించారు. పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, అద్దేపల్లి రామమోహన్‌రావు, సాగర్ శ్రీ రామకవచం, అనుమాండ్ల భూమయ్య, కొలుకలూరి ఆశాజ్యోతి, వెన్నెలకంటి, డా॥ బీరం సుందరావు, డా॥రాధేయ యం.వెంకయ్యనాయుడు, వంటి పెద్దలు విలువైన ముందుమాటలు రాసారు. జీవితం పట్ల నమ్మకం, మనిషి పట్ల ప్రేమ, "మాట" పైనే ఆధార పడి ఉంటుంది. శివారెడ్డిగారు అన్నట్లుగా "మాట" అంశంపై దీర్ఘకవిత ఇదే మొదటిది. ప్రపంచంలోనే మొదటిది. మన పురాణాలు – కథలు "మాట" విలువను గొప్పగా చెప్పాయి. ఇందులో వెంటాడే వాక్యాలు, సూక్తుల్లా ఎన్నో ఉన్నాయి. మచ్చుకు కొన్నింటిని చూద్దాం..

"మాట.. మన మహా సంకల్పానికి ప్రతి బింబమై/ శత్రు దుర్భేద్యమైన కోటను/ మనిషికి కవచంగా ఆవిష్కరిస్తుంది. (పేజీ.123) "మాట కోటల్లో విశ్వసనీయ / సిమెంటు నింపితే ఆచరణ దివిట్లో ప్రగతి మార్గం / వెలుగులు చిమ్మదా! (పేజీ.117) "ఓనమాల్తోనే భావికి బాట వేసేది – తల్లి తండ్రి తర్వాత – దారి చూపేది.. గురువు మాటల వైశిష్ట్యాలే కదా!! (పేజీ.75) "మదిసుడి గుండంగా మారినప్పుడు / మాట తుఫాను హోరవుతుంది./ మది గాయాల సంద్రమైనపుడు / మాట విప్లవ గళం తొడుక్కుంటుంది (పేజీ.59). ఇలా ఎన్నో శక్తివంతమైన భావ చిత్రాలతో వేకువకు బాటవేసే "మాట"ను దీర్ఘ కవిత్వీకరించిన చిన్ని నారాయణరావు అభినందనీయులు.

---



## కడారు మనోగీతికలు (కవిత్వం)

**కవి:** ఆచార్య కడారు వీరారెడ్డి
**పేజీలు:** 106, వెల: 100/-
**ప్రతులకు :** కవి పేరుతో
ఇ.నెం. 8-12-20, బృందావన్‌నగర్,
రోడ్ నెం.8 హబ్సిగూడ హైదరాబాద్-7
**ఫోన్:** 9392447007

శ్రీమతి వీణా – శ్రీ బైసా దేవదాను దంపతులకు అంకితంగా కవి కడారు వీరారెడ్డి ఈ కవిత్వ సంపుటి తెచ్చారు. శాతవాహన విశ్వ విద్యాలయ ఉపకులపతిగా, కవిగా వీరు ప్రసిద్ధులు. దాదాపు 12 కవితా సంకలనాలు విడుదల చేసారు. హిందీలోకి వీరి కవిత్వం అనువాదమైంది. 516 కవితలున్న ఈ కవితా సంపుటిలో మచ్చుకు కొన్ని కవితలు.

'కాకిని, కోకిలను / వేరు చేసిది పాటే /వక్తను, శ్రోతను వేరు చేసేది మాటే! (పేజీ.99), రాజకీయ / వ్యాపార రంగాన్ని మించిపోతుంది! నమ్మకం విలువ తగ్గింది/ "అమ్మకం" గిరాకీ పెరిగింది!! (పేజీ.97) ప్రపంచీకరణ పేరుతో / రాజకీయ రంగంలోనూ వ్యాపార ధోరణి / సంక్షేమ పథకాలు / ఓట్లు రాబట్టుకునే సరకులు (పేజీ.96) జీవితానుభవాల సారాన్ని కవిత్వీకరించిన వీరారెడ్డిగారి కలంలోంచి గొప్ప తాత్త్విక ధార ప్రవహించింది.

---

## రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి "కైత"



**పేజీలు :** 94, వెల-50/- రూ॥
**ప్రతులకు :** శ్రీమతి రాజావాసిరెడ్డి మల్లీశ్వరి
ఇ.నెం, 501 సీత రెసిడెన్సీ, బ్రాహ్మన్‌వాడీ.
బేగంపేట, హైదరాబాద్ -500016,
**ఫోన్:** 9866583907

తెలుగు భాషా సాహిత్య -వ్యాస రచనలో – బాలసాహిత్యంలో వచన రచనా ప్రక్రియలో 'మల్లీశ్వరి' గారు కృషి చేసారు. గణిత మేధావి శ్రీ వీరా గారికి అంకితంగా 40 కవితలతో ఈ సంపుటి తెచ్చారు. వెన్నెల, సూర్యోదయం, క్షీణిత, ఏకాంత, వల్మీకంచ, స్వచ్ఛత, సంస్కృతి, అంతర్జాతీయం, తొలకరి, రైతు, దేవదాసి, చివరిపేజి లాంటి కవితల్లో వస్తు-శిల్ప-శబ్ద నిర్మాణం బాగుంది. ప్రతి కైత చివర "వీరా" అభిప్రాయాలు పొందుపర్చడం బాగుంది.

"ప్రారంభ దినమేదైతేనేం / కష్టేఫలి అన్నది మరచిపోతే/ కాలం ఎన్ని రూపాల్ని మార్చుకుంటుందో" అంటారు. 'కాలం రూపాలు' అక్షరీకరించిన కవయిత్రి కలం బలం ఈ 'కైత'ల్లో కనిపిస్తుంది.

## బ్రతుకు.. ఓ నిరంతర అన్వేషణ”

# “సైన్స్ పుస్తకాలు పిల్లలే కాదు పెద్దలూ చదవాలి.

కె.బి.గోపాలం



శతాధిక గ్రంథకర్త, మానవతావాది, బయోలజీలో పిహెచ్‌డి గ్రహీత, నంది పురస్కార గ్రహీత, సైన్స్ పుస్తక రచయిత, సంగీతజ్ఞుడు, కథకుడు, నవలా, నాటకకర్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు, జనవిజ్ఞాన కారులు, మనకాలపు పరిశోధక మేధావి డా॥ కె.బి.గోపాలం గారితో కిటికి ముఖాముఖి..

**1. (కిటికి)నమస్కారం సార్.. మీ ఊరు - మీ తల్లిదండ్రులు, మీ గురువు ఎవరు?**

మాది పాలమూరు (మహబూబ్‌నగర్)జిల్లా ఎనుగొండ గ్రామం. మా నాయనగారు వెంకట నరసింహాచార్యులు, అమ్మ శేషమ్మ. నాకు మా నాన్నే గురువు - దేవుడు సమస్తం.

**2. మీరు పొందిన అత్యంత ప్రతిష్టాత్మకమైన నంది అవార్డ్ గురించి చెప్పండి!!**

ఆవార్డ్‌లు బోలెడు వచ్చాయి. కృషికి దగ్గ గౌరవాలూ పొందాను. తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కారం అంటూ 1116/- తో సరిపెట్టింది. దూరదర్శన్‌లో “శాస్త్ర” అనే కార్యక్రమం దాదాపు 45 ఎపిసోడ్స్ నిర్మాణం జరిగిన సందర్భంలో బెస్ట్ యాంకర్‌గా “నంది” పురస్కారం వచ్చింది. 2011లో నన్ను తమిళనాడులో “రసిక ప్రియ” బిరుదుతో నా సంగీత కృషికి (రచన పరంగా) తగిన సత్కారం చేసారు. ‘కైకవసి’ రాగంపై మక్కువ. అన్ని రాగాలు ఇష్టమే. సంజయ్ సుబ్రహ్మణ్యం, బాలాంత్రపు రజనీ కాంతారావు లాంటి వారు సంగీత అంశాలపై నన్ను సంప్రదించి మాట్లాడటం గొప్పగా భావిస్తాను. నా ఆలోచనలు.. ప్రజలకు పంచాలి. అదే నా జీవిత ధ్యేయం. మార్గంగా భావిస్తాను. రచయితకు అవార్డుల కన్నా “గౌరవం” ముఖ్యం అంటాను. నన్ను కంచిపీఠం ఆస్థాన కవిగా తీసుకొంది ఇది గొప్ప విషయం.

**3. మీరు ఎన్నో రచనలు చేసారు కదా మీ రచనలు ప్రచురించిన సంస్థలేవి?**

విశాలాంధ్ర, నవచేతన, నవతెలంగాణ, హెచ్‌బిటి, పికాక్ క్లాసిక్స్, ఎమెస్కో, ప్రగతి, క్రియేటివ్ లింక్స్, నవోదయ, దుర్గా పబ్లికేషన్స్ (ఎం.వి.ఆర్ శాస్త్రి) ఇంకా చాలా ఉన్నాయి.

**4. ఈ మధ్య నవతెలంగాణ పబ్లికేషన్స్ వారు “కొత్తదారులు” సిరిస్ వేసారు ఆ ప్రాజెక్టు ఏమిటి?**

రేపటితరం వారికి సిద్ధాంతాలు, సూత్రాలు, సూత్రీకరణలు చెప్పి గందరగోళ పరచకుండా 76 సం॥ వయస్సులో కుటుంబం చూసుకొంటూ వికలాంగ స్థితి పూర్వ పక్షంచేసి బిడ్డల్ని కని, సైన్స్ ప్రపంచంలో బ్లాక్‌హోల్స్‌ను కనుగొని గొప్పవాడైన స్టీఫెన్‌హాకింగ్ గురించి చెప్పాను. ప్రయాణ ఖర్చుకు కూడ డబ్బులేని సాధారణ గృహిణి ఆఫ్రికా అడవులు చేరి 80సం॥ జీవించి చింపాంజీలపై పరిశోధించిన జెన్ గుడాల్ గురించి రాసాను. ఎవ్వరూ నడవని దారిలో నడవాలి తద్వారా పిల్లలకు స్ఫూర్తి, కొత్త ఉత్సాహం తద్వారా ‘కొత్తబాట’ ఏర్పడుతుంది.

**5. ఒక్కమాటలో మీ ఫిలాసఫీ చెప్పండి..**

“బ్రతుకు నిరంతర అన్వేషణ” మనం శ్రమ పడిన చోట లాభం లేకపోవచ్చు. మరోచోట లాభం రావచ్చు. మన పని, మనం నిరంతరం చేస్తూ పోవాలి. లాభాలు, గౌరవాలు చూడరాదు. జ్ఞానం జ్ఞాన పిపాస వికాసానికి మూలమౌతుంది. సైన్స్‌ను గురించి రాస్తూ, ఎంతో కాలంగా నక్షత్రాలు, ఆకాశం దగ్గరే సైన్స్ రచయితలు ఆగిపోయారు. ప్రస్తుత ఆవిష్కరాల గురించి చెప్పడంలో వెనుక బడ్డారు. స్టీఫెన్‌హాకింగ్‌పై ఎంతో చెప్పాల్సి వుంది కదా!!

**6. పబ్లిషర్స్‌ను మీరు తిరస్కరించిన సందర్భాలున్నాయా?**

ఉన్నాయి. తెలుగులో జువాలజీ బుక్స్ వేద్దాం అనే పబ్లిషర్స్ సలహాను త్రోసి పుచ్చా. నేను డబ్బుకోసం కమర్షియల్ రైటర్‌ని కాదల్చుకోలేదు. మంచి ఆలోచనలు కావాలి. రావాలి. ఈనాడు పాఠ్యాంశాల్లో గల రచయితలు ఎంత మందికి తెల్సు?? నా “సైన్స్ వెలుగులు” టాప్ టెన్‌లో ఉండాల్సి పుస్తకం. అది పాఠ్యాంశంగా ఉండాల్సిన పుస్తకం. డబ్బుకోసం రచనలు ఏనాడు చేయలేదు. సైన్స్, విజ్ఞానం, సామాన్యులకు అందాలన్నదే నా ధ్యేయం. అందుకోసం ఉచితంగా కూడా రచనలు చేసాను. చేస్తాను. రాసి ఇస్తాను. తెలంగాణ ప్రభుత్వానికి “చెట్టు” అంశంపై రాసాను. అది చాలా పాపులర్ అయ్యింది. నేను స్వయంగా రాసి డిటిపి చేసి డిజైనింగ్ చేసి కవర్ పేజి సెట్ చేసి పిల్లల జ్ఞానం కోసం కష్టపడి సైన్స్ పుస్తకాలు రాసి, పబ్లిషర్స్‌కి ఇస్తే చూద్దాం! చర్చిస్తాం! ఆలోచించి వేస్తాం అనే పబ్లిషర్స్‌పై అసహనం వస్తుంది. కోపం రావడం సహజమే కదా!! ఏం చెయ్యాలి? నేనే స్వయంగా వేద్దాం అని ఆలోచిస్తున్నా!

**7. “సైన్స్ వెలుగులు” గురించి చెప్పండి!**

అలనాటి కొడవటిగంటి కుటుంబరావు గారి రచన “నిత్య జీవితంలో సైన్స్” నవీకరించి క్లుప్తీకరించి విశాలాంధ్ర వారికి వర్క్ చేసి పెట్టాను. తరువాత ఆంధ్రజ్యోతిలో “సైన్స్ సంగతులు” మరికొన్ని సైన్స్ సంగతులు రాసాను. నాటి సైన్స్‌తో పాటు సమకాలీన సైన్స్ పాఠకులకు అందించే కృషిలో నా జీవితాంతం కృషి చేసాను. చేస్తున్నాను. ఆ కృషిలో భాగంగానే నా రచనలో ప్రధానమైనవి. 1. సైన్స్‌సంగతులు. 2. ఇంకొన్ని సైన్స్ సంగతులు 3. మరికొన్ని సంగతులుగా వచ్చాయి. ఇంకా రాస్తున్నాను.

**8. మీకు రావాల్సినంత గుర్తింపు రాలేదేమో అని అనిపించడంలో వాస్తవికత!**

లేదు. నన్ను పిల్లలు, ఉపాధ్యాయులు, ఎంతో గౌరవిస్తారు, గుర్తిస్తారు. ఒకసారి ఓ పబ్లికేషన్ ఆఫీసుకెళ్తే ఎడిటర్ ఆశ్చర్యపోయాడు. అక్కడి ఎంప్లాయిస్ 50 మంది నన్ను చూడ్డానికి వచ్చారు. అలాగే కథానిక శత వసంతాల వేడుకకు విశాఖలో వందల మంది నా వద్దకు వచ్చారు. నేను కథారచనలో కూడా కృషి చేసాను. నవలా రచనలో కృషి చేసాను. సంగీతంలో ప్రావీణ్యం వుంది. నాటక రంగంలో కృషి వుంది. తెలుగువారు అంతా నన్ను గౌరవిస్తున్నారు. చాలు. ప్రయోగశీలురను ఎవ్వరూ ఇష్టపడరు!!

**9. మీరు పెద్ద పెద్ద కంపెనీల్లో ట్రైనింగ్ ఇచ్చారని విన్నాం! వాటి గురించి..**

అవును. నేను పెద్ద పెద్ద కంపెనీల్లో ట్రైనింగ్ ఇచ్చాను. పర్సనాలిటీ డవలప్మెంట్ సైన్స్ (వ్యక్తిత్వ వికాసం) అంశాలపై లెక్చర్స్ ఇచ్చాను. పబ్లిక్ స్పీచ్పై కోర్సు చేసాను. నాకు తెల్సిన జ్ఞానం, సైన్స్, కళలు, కథలు అందరికీ పంచాలనే అభిలాష కలవాణ్ని "బ్రతుకుబడి" పుస్తకం తృప్తినిచ్చింది. "లోకాభిరామం" కూడా ఉంది.

**10. కథలపై మీ కృషి గొప్పది - కొన్ని విషయాలు చెప్పగలరు?**

సూఫీ కథలు, ముల్లా నశిరుద్దీన్ కథలు, సౌదీ షరీజీ కథలు రాసాను. ఇంకా జపనీస్ కథలు, జపనీస్ పుస్తకాలు, జపనీస్ సినిమాలు గురించి రాసాను. బెంగాలి చిత్రాలపై (సత్యజిత్రాయ్ షత్రంజేకే కిలాడి) రాసాను. "నూర్ మహల్" నవల రాసాను. నాటి ఉదయం పత్రికలో "వండర్ ఫుడ్" కథ రాసాను. విమర్శన వ్యాసాలు రాసాను.

**11. మీకు తృప్తినిచ్చిన ఘటనలు ప్రముఖులతో అనుబంధం!!**

సైన్స్ పుస్తకాల రచయితలకే గాకుండా ప్రముఖుల్లో ఐపిఎస్ ఆర్.ప్రభాకరరావు, బాలాంత్రపు రజనీకాంతరావు, వెంపటి చినసత్యం, శోభానాయుడు, అల్లాభక్షు (నాటకం) ఉప్పలూరి రాజారావు, పొన్నాల రామ సుబ్బారెడ్డి, మంగళంపల్లి బాలమురళీ కృష్ణ, నండూరి రామకృష్ణమాచార్య లాంటి ప్రముఖులతో పరిచయాలు, కలసి వారితో కలం-కాలం కదిపిన మధురానుభూతులెన్నో ఉన్నాయి. ఇంకా చాలా చాలా వున్నాయి లెండి.. (నవ్వుతూ)

**12. ప్రస్తుతం ఏం రాస్తున్నారు?**

బ్రతకడం నిరంతర అన్వేషణ 21వ శతాబ్దంలో సెపియన్స్ అంశంపై కృషి చేయాలి. బల్ బ్రసన్ "దబాజీ" పుస్తకం రాస్తున్నాను. నోకోలా టెస్లా, మేరిక్యూరీ, వాల్ట్డిస్నీ, పిరమిడ్ మొ॥ జానపద కథలు ఉన్నాయి. పలుదేశాల సాహిత్యం, చరిత్రలు, జానపద కథలు, కవుల్ని విస్తృతంగా అధ్యయనం చేసాను. నా జ్ఞానం అంతా ప్రజలకు, చదువరులకు అందిచాలనేదే నా ఆశయం తపన.. ఆడియో , విడియో ఎడిటింగ్, డిటిపి కవర్డిజైన్ లాంటి సాంకేతిక అంశాలపై నాకు పట్టు ఉంది. మరోసారి చర్చించుదాం! శెలవు..

- ఇంటర్వ్యూ: తంగిరాల చక్రవర్తి

## "హేమంత తుషారాలు" పలికించిన గజళ్ళు



**కవయిత్రి :** డా॥ గడ్డం శ్యామల
**పేజీలు:** 136, వెల : 150
**ప్రతులకు:** ప్లాట్-203, మారుతీ హైట్స్, న్యూ మారుతీ నగర్, చైతన్యపురి హైదరాబాద్-60, **ఫోన్:** 9704175183

గజళ్ళ మౌలిక రూపానికి పరిమితమై చక్కటి గజళ్ళు శ్యామలగారు రాసారు. రదీఫ్ కాఫియాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ మత్లా నుండి ఐదు షేర్లతో మక్తా వరకు నడిపించి భావైక్యాన్ని సాధించారు. గజల్ అంటే అమీర్ ఖుస్రూ, గాలిబ్లు గుర్తుకొస్తారు. 9వ శతాబ్దంలో అబ్దుల్ జఫర్ రూడీతో గజల్ రూప నిర్మాణం ప్రారంభమై 12వ శతాబ్దిలో సీనయొగజ్నది, ఎరిమద్దిన్ అత్తర్తో గజల్ సొగసులు పొందింది. 13వ శతాబ్దంలో సాదిజలాలుద్దీన్ రూమి, 14 వ శతాబ్దంలో హాఫిజ్ షిరాజ్లు ప్రాణం పోశారు. ఎన్నో గొప్ప గజల్స్ ఈ పుస్తకంలో చూడగలము. **విశ్వాసమే శ్వాసానికి వెలుగు దారి ఓ శ్యామా! గమనమంత రహదారిగ సాగవచ్చని చెప్పిందా** (పేజి.123) అంటారు ఓ గజల్లో కవయిత్రి.









ఏప్రిల్ నెలలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతుల సందర్భంగా..

పై పుస్తకాల సెట్ 25% డిస్కౌంట్ లభించును

**నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అన్ని పుస్తక కేంద్రాలలో లభించును.**

**'e' పేజీకి మీరూ రాయవచ్చు!**

కొత్తపుస్తకాలు, ముఖ్యమైన సాహితీ సభలు వివరాలు, వ్యాసాలు రాయండి.

ఎడిటర్ కిటికి నవతెలంగాణ పబ్లిషింగ్హౌస్ ఎమ్.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్ హైదరాబాద్ - 500 020.

ఫోన్/వాట్సాప్ : 9490099350




## మార్క్స్ మార్గం - 1

**రచయిత :** కె.ఆనందాచారి

**వెల** - 120/- **పేజీలు :** 124

**ప్రతులకు:** నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బ్రాంచీలు ఎమ్.హెచ్.భవన్ , 21/1 బాగ్‌లింగంపల్లి హైదరాబాద్ -20, **ఫోన్ :** 9490099378

మార్క్స్ మార్గం పేరిట రాజకీయ అర్థశాస్త్రంలోని కొన్ని అంశాల పరిచయాన్ని కె.ఆనందాచారి రచించారు. ఆయా వ్యాసాల సారాన్ని 4 లైన్లు కవితలో చక్కగా భావాన్ని ఇమడ్చి స్ఫూర్తి కవితీకరించిన తీరు బాగుంది. గంట ఉపన్యాసాన్ని ఒక పాటలో చెప్పినట్లుగా స్ఫూర్తి ప్రయత్నం బాగుంది. శ్రమతోనే సరకు విలువ - పెట్టుబడి అంటే శ్రమదోపిడే ఉత్పత్తికీ లాభానికి మూలం శ్రమే - నిరుద్యోగం పెట్టుబడి దారీ లక్షణం - శ్రమ లేకుండా ప్రపంచము లేదు. ఆకలి, కన్నీరుండని లోకం కోసం - మార్క్స్ అందించిన మహత్తర సిద్ధాంత సారం "పెట్టుబడి" గ్రంథంలో తేలిగ్గా దర్శింపచేసారు. ఈ వ్యవస్థలన్నీ దోపిడి పక్షమే అంటారు రచయిత.

## మార్క్స్ మార్గం - 2




ఈ పుస్తకంలో ఏది సత్యం, ఏదసత్యం, మనిషి ప్రపంచం, చైతన్యం, భాష, భావాలు, జ్ఞానం, సిద్ధాంతాలు పదార్థం, గతి తార్కిక భౌతిక వాదం పరిమాణాత్మకం నుండి గుణాత్మకం, రూపం, సారం, కార్యం, కారణం, వాస్తవం, అవకాశం, అంత:స్సారం- దృగ్గోచరం, అభివృద్ధి లాంటి అంశాలు మార్క్సిస్ట్ తాత్విక ఆలోచన విశ్లేషణగా రాసారు.

**పేజీలు :** 104, **వెల:** 95/-

## "పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ - మార్క్సిస్టు అవగాహన"




**రచన :** బివి రాఘవులు,

**తెలుగు :** గుడిపూడి విజయరావు

**వెల** - 100/- **పేజీలు :** 96

**ప్రతులకు:** నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బ్రాంచీలు ఎమ్.హెచ్.భవన్ , 21/1 బాగ్‌లింగంపల్లి హైదరాబాద్ -20, **ఫోన్ :** 9490099378

చిన్న పుస్తకంలో విస్తృతమైన సైద్ధాంతిక అవగాహన, సమగ్ర పెట్టుబడిదారీ రాజకీయ అర్థశాస్త్రంగా దీన్ని చెప్పవచ్చు. మార్క్స్ "పెట్టుబడి" గ్రంథంలోని మూడు వాల్యూములలోని సారాంశం ఈ పుస్తకాలలో ఉంది. "థీయరీస్ సర్ ప్లస్ వాల్యూ" గ్రంద్రిస్ గ్రంథాలలోని కొన్ని అంశాలు సైతం ఇక్కడ కనిపిస్తాయి. సరుకు/శ్రమ/శ్రమశక్తి / శ్రమకు - శ్రమశక్తికి మధ్య వ్యత్యాసం - పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికుని దోపిడి ఎలా మరుగున పడుతుంది. - కార్మికుని దోపిడితో అదనపు విలువ పోగు చేయడం ద్వారా సంపద ఎలా పోగుపడుతుంది. పెట్టుబడి సంచయనం లాంటివి విపులంగా వివరించారు. మార్క్స్ పెట్టుబడి గ్రంథాల మూల ప్రణాళికలో పేర్కొని తర్వాత చెప్పలేక పోయిన ఒక ముఖ్యమైన అంశం రాజ్యానికి - పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థకు మధ్య ఉన్న సంబంధం. ఈ అంశాన్ని రాఘవులుగారు ఎంతో స్పష్టంగా, శక్తి వంతంగా వివరించారు. ఆర్థిక కోణంలో రాజ్యం పాత్ర స్పష్టం చేసిన గొప్ప పుస్తకం ఇది. నయా ఉదారవాద దశ (1975-2008) ఆర్థిక సంక్షోభ అనంతర దశ 2020 మరొక మాంద్యాన్ని వివరించారు. అధ్యయన తరగతులకు ఇది తప్పని సరి పుస్తకం.

## "యోధుల యాది"




**రచయిత : భూపతి వెంకటేశ్వర్లు**

**పేజీలు: 112, వెల: 110/-**

**ప్రతులకు:** నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బ్రాంచీలు ఎమ్.హెచ్.భవన్ , 21/1 బాగ్‌లింగంపల్లి హైదరాబాద్ -20, **ఫోన్ :** 9490099378

బ్రిటిష్ పాలనకూ, నైజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై సాగించిన మహత్తర పోరాట యోధుల్ని యాది చేసుకునే ప్రయత్నమే ఈ పుస్తకం. 1830 నాటి పోరాట యోధుడు తుర్రెబాజ్ ఖాన్‌తో ప్రారంభమైన పోరాట చరిత్రలు కోమరంభీం, భాగ్యరెడ్డి వర్మ, బందగీ, దొడ్డికొమురయ్య, ఐలమ్మ, షోయాబుల్లాఖాన్, అచ్చమాంబ, కృష్ణమూర్తి యాదగిరి, కేవల్‌కిషన్, రాజబహదూర్ గౌర్, ఉప్పల మల్సూర్, దాన్ నాయక్, కమ్మలమ్మ, సుద్దాల హన్మంతు, మిద్దె రాములు, పండుగ సాయన్న, సామల సదాశివ, భగవాన్‌దాస్, రజబ్అలీ, హీరాలాల్‌మోరియా, ఓంకార్, నల్లానరసింహం, నారాయణరావు పవార్, రావెళ్ళ వెంకట రామారావు లాంటి సాయుధ పోరాట, సాహిత్య పోరాట యోధుల గాథల్ని ఉత్తేజభరితంగా అక్షరీకరించారు భూపతి వెంకటేశ్వర్లు.

## రిజర్వేషన్ బోగి(కథలు)




**రచయిత్రి : జూపాక సుభద్ర**

**పేజీలు : 104, వెల: 100/-**

**ప్రతులకు:** నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బ్రాంచీలు ఎమ్.హెచ్.భవన్, 21/1 బాగ్‌లింగంపల్లి హైదరాబాద్ -20, **ఫోన్ :** 9441091305

70 సం॥ స్వాతంత్ర్యం తరువాత కూడా దళితుల పట్ల వివక్ష, అణచివేత, ఎలా కొనసాగుతున్నాయో కళ్ళకు కట్టినట్లు ఒక డాక్యుమెంటరీ చిత్రంలా అక్షరీకరించిన ఈ కథల సంపుటిని రచయిత్రి తన మాతృమూర్తి "కనకవీర"కి అంకితమిచ్చారు. 15 కథలున్నాయి. ఈ కథలు ఒక సాంస్కృతిక చైతన్యాన్ని, చరిత్రక అవగాహనను, ప్రతిఘటనను, ఆత్మ గౌరవాన్ని, కులవివక్షపై ప్రతిఘటనను ప్రేరేపిస్తాయి. గ్రామంలో సర్పంచి పదవి నుండి రైల్లో రిజర్వేషన్ బోగి(సీటు) దాకా దళితులు ముఖ్యంగా మహిళలు. ఎదుర్కొంటున్న సమస్యలు. అవమానాలు అద్భుతంగా అక్షరీకరించారు. వేమన విశ్వవిద్యాలయ ప్రొ.డా॥ ఎం.ఎం. వినోదిని చక్కటి ముందుమాట రాసారు.

## ముసాఫిర్ యాకూబ్ కవిత్వం(1983-2021)




**కవి యాకూబ్**
**పేజీలు:** 618, **వెల:** 600/-
**ప్రతులకు:** నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బ్రాంచీలు ఎమ్.హెచ్.భవన్ , 21/1 బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ -20,
**ఫోన్ :** 9490099378

గోరటి వెంకన్నకు అంకితం చేస్తూ కవి యాకూబ్ సమగ్ర కవిత్వాన్ని ఓ పుస్తకంగా తీసుకొచ్చారు. బండి నారాయణస్వామి , కృష్ణుడు, పెన్నా శివరామకృష్ణలు చక్కటి ముందుమాటలు రాసారు. ప్రవహించే జ్ఞాపకం, సరిహద్దురేఖ, ఎడతెగని ప్రయాణం, నదీమూలం లాంటి ఇల్లు, తీగలచింత కవిత్వ సంపుటాలు ఒకే చోట చదువుకునే చక్కటి సదవకాశం ఈ పుస్తకం ద్వారా కవితా ప్రియులకు అందించారు కవి యాకూబ్. అన్య భాషల్లోకి అనువదించలేనిదే గొప్ప కవిత అంటారు పండితులు. అలాంటి గొప్ప కవితలెన్నో ఉన్నాయి. జైలునగరం, మట్టిమనిషి, రొట్టమాకురేవు, నిద్ర పిట్ట వచ్చేసింది. వర్షంలో ఇద్దరం, గాయల దుప్పటి, సరిహద్దురేఖ పల్లేరుగాయం, దేహాంకురం, క్రీనీడ, ఒకనొక సముద్రం, యుద్ధస్థావరం, ఖండిత స్వరం, అతడు ఆమె, మార్కెట్, నిర్లిద్ర, స్మృతి శకలం, పోలవరం నీ కలల సాయుధులు. కాశ్మీరు, ఈద్గా, విలోకనం ఇలా ఎన్నెన్నో కవితలు పాఠకుల్ని కదిలిస్తాయి.

## కవి యాకూబ్ @ 60

### (మూల్యాంకన వ్యాసాలు)




**సంపాదకులు: వంశీకృష్ణ, గుడిపాటి**
**పేజీలు: 738, వెల: 700/-**
**ప్రతులకు:** నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బ్రాంచీలు ఎమ్.హెచ్.భవన్ , 21/1 బాగ్‌లింగంపల్లి హైదరాబాద్ -20, **ఫోన్ :** 9490099378

కవి యాకూబ్ 60 సం॥ జీవిత గమనంలో సాహితీ, సామాజిక కృషిని అక్షరబద్ధం చేసిన గొప్ప గ్రంథం ఇది.

విమర్శకుడుగా యాకూబ్ సాహిత్యానికి చేసిన దోహదాన్ని మృణాళిని, ఎ.కె ప్రభాకర్, సి.హెచ్.లక్షణ మూర్తి, బలంగా తమ వ్యాసాల్లో అంచనా వేసారు. అఫ్సర్, ప్రసేన్, సీతారాం, నగ్నముని, గోరటి వెంకన్న దర్భశయనం శ్రీనివాసాచార్య, ఓల్గా, డా॥ జిలుకర శ్రీనివాస్ ఎం.నారాయణశర్మ, నందిని సిధారెడ్డి, పాణి, నలిమెల భాస్కర్, ఆనందాచారి, తెలక పల్లి రవి, డా॥ పసునూరి రవీందర్, వేగుంట మోహన ప్రసాద్, పెన్నా శివరామకృష్ణ, తగుళ్ళ గోపాల్, వాడ్రేవు చిన వీరభద్రుడు లాంటి సాహిత్య వేత్తలు రాసిన 178 వ్యాసాలు. యాకూబ్ కృషిని అక్షర బద్ధం చేసాయి.

## ప్రయాణం




**రచయితలు : విప్లవ్ కుమార్, విజయ్**
**పేజీలు: 240, వెల: 200/-**
**ప్రతులకు :** ప్రముఖ పుస్తక కేంద్రాలు

ఏనుగుల వీరస్వామి రాసిన కాశీయాత్ర చరిత్ర పాఠకుల్ని ఆరోజుల్లో విశేషంగా అలరించింది. యాత్రలు చేసిన వారు వారి అనుభూతులు, అనుభవాలు అద్భుతంగా అక్షరీకరించిన సందర్భాలు ఉన్నాయి. డివైఎఫ్ఐ నాయకులు విప్లవ్ కుమార్, విజయ్ లు 46 రోజుల పాటు రాష్ట్రమంతా మోటారు సైకిల్ యాత్ర చేసి పరిశీలించిన అంశాలే ఈ ప్రయాణం పుస్తకం. గల్ఫ్ వలసల పరిశీలన, పాలమూరు వాసుల ముంబాయికి వలసలు, బాల్‌నగర్ స్థానికులకు ఉద్యోగాలు రాకపోవడం, యువత ఎదుర్కొంటున్న అనేక అంశాలను అక్షరీకరించారు. అధ్యయనం చేయటం ఒక లక్ష్యమైతే అందులోని సమస్యలను పరిష్కారానికి కృషి చేయటం మరొక లక్ష్యం. రచయితలు ఆ దిశగా "ప్రయాణం" ఫల ప్రదం కావాలి.



తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని గారిచే మార్క్స్ మార్గం గ్రంథావిష్కరణ సభ ఖమ్మం



21వ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డును పద్మశ్రీ ఇనాక్‌కు ప్రధానం చేస్తున్న ఆనందాచారి



యోధుల యాది గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న హిమబిందు, జాన్‌వెస్లీ, చంద్రమోహన్, భూపతి తదితరులు

## కొత్త పుస్తకాలు ...

## New Arrivals ...




**భారత ఆర్థిక వ్యవస్థ**
**(1857-2020)**
రచయిత: **ఎస్.ఎ.విద్యాసాగర్**
పేజీలు: 452, వెల: రూ. 400/-




**తిరగబడ్డ ట్రాక్టర్లు**
(రైతు వ్యతిరేక చట్టాలపై)
రచయిత: **మాడభూషి శ్రీధర్**
పేజీలు: 104, వెల: రూ. 130/-




**ఇంటా బయటా హింస**
రచయిత: **మాడభూషి శ్రీధర్**
పేజీలు: 216, వెల: రూ. 150/-




**19వ శతాబ్దిలో**
**సీమాంధ్ర సమాజం**
రచయిత: **కొంపల్లి హెచ్.ఎస్.ఎస్.సుందర్**
పేజీలు: 207, వెల: రూ. 200/-




**సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ**
*పేజీలు: 88, వెల: రూ. 70-*
**మోడీ వ్యవసాయ చట్టాలను ఎందుకు వ్యతిరేకించాలి?**
*పేజీలు: 48, వెల: రూ. 40/-*
**పతనం అంచున భారత ఆర్థిక వ్యవస్థ**
*పేజీలు: 72, వెల: రూ. 60/-*




**ఎవరికి వర్తిస్తే వారికి**
రచయిత: **ప్రసేన్**
*పేజీలు: 107 వెల: రూ. 200/-*




**కోపోద్రిక్త స్వరం**
రచయిత: **రవిమారుత్**
*పేజీలు: 252 వెల: రూ. 300/-*




**పెద్ద ప్రశ్నలు వాటికి చిన్న సమాధానాలు**
రచయిత: **స్టీఫెన్ హాకింగ్**
తెలుగు: **కె.బి.గోపాలం**
*పేజీలు: 280, వెల: రూ. 250/-*

**ప్రతులకు : నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్, 21/1,ఆజామాబాద్, ఆర్‌టిసి క్రాస్‌రోడ్, హైదరాబాద్-20, ఫోన్: 9490099378/373**

## Book - Post

From :

**Navatelangana Publishing House**
M.H. Bhavan, 21/1, Azamabad,
Near RTC Kalyana Mantapam
Hyderabad-20

To :

......................................
......................................
......................................
......................................